సైకిల్.. గ్లాస్ వార్

కావ్యకు గుచ్చుకుంటున్న పదునెక్కిన గ్లాసు

- పసుపులేటిపై నోరుపారేసుకుంటున్న కావ్య
- ఆధిపత్యం కోసం వ్యూహాలు రచిస్తున్న పసుపులేటి
- రెండో స్థానం కోసం పోటీ పడుతున్న గ్లాస్, సైకిల్

'తెలుసుగా.. గాజు గ్లాసు పగిలేకొద్దీ పదునెక్కొద్ది'...పవన్‌కళ్యాణ్ ఏ ముహూర్తంలో ఈ మాట అన్నాడో కానీ పగిలి పగిలి పదునెక్కిన గ్లాసు కావలి టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డికి కసుక్కున దిగింది. కావలి టీడీపీ సీటు ఆశించి భంగపడిన పసుపులేటి సుధాకర్‌కు టీడీపీ రెబల్, స్వతంత్ర అభ్యర్థిగా జనసేన పార్టీ సింబల్ అయిన గాజు గ్లాసు దక్కడంతో కావలి నియోజకవర్గంలో రెండో స్థానం కోసం టీడీపీ అభ్యర్థి కావ్య, రెబల్ అభ్యర్థి పసుపులేటి పోటీ పడుతున్నారు. పసుపులేటికి గాజు గ్లాసు సింబల్ వచ్చిన మరుక్షణం నుంచి పసుపులేటిని టార్గెట్ చేస్తూ కావ్య నోరుపారేసుకుంటున్నాడు. కూటమి కేడర్ అంతా ఇప్పుడు పసుపులేటి పక్షం చేరడంతో ఇప్పుడు సైకిల్ వర్సెస్ గ్లాస్ వార్ జరుగుతోంది.



కావలి: కావలి నియోజకవర్గంలో సైకిల్ వర్సెస్ గ్లాస్ వార్ మరింత తారసాయికి చేరింది. తాజాగా జరుగుతున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తుండడం, పొత్తులో భాగంగా తమ పార్టీకే సీటు దక్కుతుందని కావలి నియోజకవర్గంలోని పవన్ కళ్యాణ్ అభిమానులు ఆశించారు. అయితే ఈ సీటును టీడీపీ తన్నుకుపోవడంతో పవన్ అభిమానులు నిరాశ చెందారు. అయితే తమ అభిమాన నేత పవన్ కోసం ఆయన చెప్పిన విధంగా ఇష్టం లేకపోయినా.. కష్టంగానే టీడీపీ విజయం కోసం పనిచేస్తున్నారు. కావ్య కృష్ణారెడ్డి అభ్యర్థిత్వాన్ని మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న సొంత పార్టీ క్యాడర్‌తో పాటు కూటమిలో చిక్కుకున్న జనసేన కార్యకర్తలు, పవన్‌కళ్యాణ్ అభిమానులు ఒక దశలో ఆయనపై నాదెండ్ల మనోహర్, నాగబాబుకు కూడా ఫిర్యాదులు చేశారు. ప్రత్యామ్నాయం లేకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో జన సైనికులు సైకిల్ వెంట నడిచేందుకు సిద్ధమయ్యారు. అయితే అనూహ్యంగా ఫ్రీ సింబల్ కేటగిరీలో జనసేనకు గుర్తింపు తెచ్చిన గాజుగ్లాసు గుర్తును టీడీపీ రెబల్ అభ్యర్థి పసుపులేటి సుధాకర్ దక్కించుకోవడంతో పవన్ అభిమానులంతా ఒక్కసారిగా సైకిల్ దిగి పసుపులేటి చెంతకు చేరడం మొదలు పెట్టారు. గతంలో జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన పసుపులేటి ఆ తర్వాత పరిణామాల్లో పార్టీ మారినా.. ఇండిపెండెంట్‌గా పోటీలో ఉన్నా.. జనసేన కేడర్‌తో ఉన్న అనుబంధం, సాన్నిహిత్యంతో పవన్ అభిమానులు అంతా ఆయనకు జైకొడుతున్నారు. అహంకారి అయిన కావ్య కంటే.. అందరితో సన్నిహితంగా ఉండే పసుపులేటి బేటరని అని కూటమి కేడర్ సైతం 'గాజు గ్లాస్' కూడా మనదే కదా అంటూ మద్దతు ప్రకటిస్తున్నారు.

డిపాజిట్ కోసం పోటీ పడుతున్న టీడీపీ

గడిచిన మూడు రోజుల్లో కావలిలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. బలాబలాల లెక్కలు మారిపోయాయి. పసుపులేటికి మద్దతు పెరుగుతుండడంతో కావ్య కృష్ణారెడ్డికి డిపాజిట్ కూడా దక్కే పరిస్థితి ఉండదని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. అసలే పవన్ అభిమానులు కళ్ల ముందు గ్లాస్ గుర్తు కనిపిస్తుంటే సైకిల్‌కు ఓటు వేయరు కదా. జనసేన క్యాడర్‌తో పాటు టీడీపీ క్యాడర్ కూడా పరోక్షంగా సైలెంట్ ఓటింగ్ పేరుతో సోమవారం రాత్రి నుంచి పసుపులేటి పంచన చేరడం ప్రారంభించారు. ఈ పరిణామంతో ఖంగు తిన్న కావ్య కృష్ణారెడ్డి ఆక్రోశం పట్టలేక పసుపులేటి సుధాకర్‌పై దారుణంగా నోరు పారేసుకుంటున్నాడు. సుధాకర్‌పైన ఎనిమిది కేసులు ఉన్నాయని, 420 అంటూ ఇష్టారాజ్యంగా ఆరోపణలు గుప్పించడం ప్రారంభించాడు. ఐదారేళ్లుగా సొంత డబ్బుతో కావలిలో సేవా కార్యక్రమాలు చేస్తున్న పసుపులేటి దంపతులపై అవినీతి మరకలున్న కావ్య కృష్ణారెడ్డి నోటి దురుసు వ్యాఖ్యలు చేయడం సొంత క్యాడర్‌ను కూడా విస్మయానికి గురి చేసి 'ఛీ' అనిపించింది. ఈ పరిస్థితుల్లో టీడీపీ అభ్యర్థి కావ్యకు డిపాజిట్లు కూడా వచ్చే అవకాశాల్లేవని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

కావ్యకు 'బాకు'లా పసుపులేటి

పసుపులేటి కావలి సీటు కోసం పోటీ పడుతుంటే ఆయన్ను కాదని కావ్య సీటు దక్కించుకున్న విషయం తెలిసిందే. గత ఎన్నికల్లోనే ఎమ్మెల్యే అభ్యర్థిగా జనసేన నుంచి పోటీ చేసిన పసుపులేటి ఈ దఫా రెండో స్థానాన్ని దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. వాస్తవానికి సుధాకర్‌తో నామినేషన్ విత్‌డ్రా చేయించాలని కావ్య కృష్ణారెడ్డి శతవిధాలా ప్రయతి్నంచాడు. చివరకు చంద్రబాబుతో కూడా మధ్యవర్తిత్వం చేయించినట్లు తెలిసింది. అయితే ఆత్మాభిమానం నిండుగా ఉన్న పసుపులేటి సుధాకర్ మాత్రం చంద్రబాబు అభ్యర్థనను కూడా సున్నితంగా తిరస్కరించి బరిలో నిలిచినట్లు సమాచారం. మొత్తానికి కావలిని కబళించాలనుకున్న కావ్య కృష్ణారెడ్డికి పదనెక్కిన గాజు గ్లాసు బాకులా దిగడంతో విలవిలలాడుతున్నారు.

క్లుప్తంగా

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన అబ్జర్వర్లు



అభ్యర్థులతో సమీక్షిస్తున్న ఎన్నికల జనరల్ అబ్జర్వరు

ఉదయగిరి: ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఉదయగిరిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను బుధవారం జనరల్, పోలీస్ అబ్జర్వర్లు రామ్‌కుమార్‌గౌతమ్, అశోక్‌దూబే పరిశీలించారు. ముందుగా స్థానిక ఆర్వో కార్యాలయంలో జనరల్ అబ్జర్వర్ రామ్‌కుమార్ గౌతమ్ పోటీలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రతినిధులు, ఇండిపెండెంట్లకు పలు సూచనలు చేశారు. ఎన్నికల కమిషన్ సూచించిన నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయన్నారు. స్థానిక ట్యాంక్‌బండ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును పోలీసు అబ్జర్వరు అశోక్‌దూబే పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో ఎం.రాజారమేష్ ప్రేమ్‌కుమార్, ఏఆర్వో నెహ్రూబాబు, సీఐ వేల్పుల గిరిబాబు, ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి కండువాలను కప్పుతున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: మండలంలోని అన్నగారిపాళెం పంచాయతీలో టీడీపీకి చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. కావలిలోని ఆయన నివాసంలో వైఎస్సార్‌సీపీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకుడు ఏసోబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలో చేరామన్నారు. కావలి నుంచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ప్రతాపన్నను గెలిపించుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

పతి కోసం సతి ప్రచారం



మేకపాటి శ్రీదేవికి పండ్లు, తాంబూలం ఇచ్చి ఆశీర్వదిస్తున్న మహిళలు

వింజమూరు(ఉదయగిరి): తన భర్త, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిని ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పూర్తి మద్దతివ్వాలని కోరుతూ బుధవారం సాయంత్రం వింజమూరులో ఆయన సతీమణి శ్రీదేవి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పలువురు మహిళలు తాము వైఎస్సార్‌సీపీకి పూర్తి మద్దతిస్తామని తెలిపారు. విజయ తిలకం దిద్దుతూ రాజన్నదే విజయం అని అభయహస్తం అందించారు.

ప్రచారంలో తనయుడు, కోడలు



ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి తనయుడు సాకేత్‌రెడ్డి, కోడలు మహిమ రెడ్డి

కావలి: పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన తనయుడు బాలసాకేత్ రెడ్డి, కోడలు మహిమరెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు, ఆయన కుటుంబ సభ్యులకు అడుగడుగున హారతులు పడుతూ, ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజలు స్వాగతం పలికారు. ఎన్నికల్లో తమకు మద్దతు తెలిపి రెండో సారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా విజయసాయి రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

నేడు విజయ సంకల్పయాత్ర

కొండాపురం: మండలంలోని గరిమెనపెంట, గొట్టిగుండాల, చింతలదేవి, ఉప్పలూరు పంచాయతీల్లో గురువారం ఉదయగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి విజయ సంకల్పయాత్ర నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనరు చిమిలి రవీంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

22 మంది వలంటీర్లు రాజీనామా



రాజీనామా పత్రాలు చూపిస్తున్న వలంటీర్లు

సీతారామపురం: మండలంలోని గుండుపల్లి, నెమళ్లదిన్నె, చిన్నాగంపల్లి, దేవిశెట్టిపల్లిలో పరిధిలో పనిచేస్తున్న 22 మంది వలంటీర్లు బుధవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను ఆయా పంచాయతీల కార్యదర్శులకు అందజేశారు. వారు మాట్లాడుతూ టీడీపీ, జనసేన నేతలు వలంటీర్ల మనోభావాలు దెబ్బ తీసే విధంగా వ్యవహరించడంతో తామంతా రాజీనామా చేశామన్నారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల కోసం స్థానిక నాయకుల ఆధ్వర్యంలో తాము పని చేస్తూ వారి విజయానికి కృషి చేస్తామన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి

సీతారామపురం: ఉపాధి కూలీల సంఖ్య గణనీయంగా పెంచాలని ఎంపీడీఓ అబ్దుల్‌కలాం ఆజాద్ అన్నారు. ఆయన బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. వేసవి దృష్ట్యా ఉపాధి పనులు ఉదయం ఆరు నుంచి పది గంటల్లోగా జరిగేలా చూడాలన్నారు. పని ప్రదేశంలో కూలీలకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుభాషిణి, ఈసీ సువార్తయ్య, టీఏలు,ఎఫ్ఏలు పాల్గొన్నారు.

టీడీపీకి గుడ్‌బై.. వైఎస్సార్‌సీపీకి జై



పార్టీలో చేరిన నరేంద్రతో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: కావలి పట్టణ టీడీపీ ఎస్టీ విభాగం అధ్యక్షుడు ఉయ్యాల నరేంద్ర ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి వైఎస్సార్‌సీపీకి జైకొట్టారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో నరేంద్ర కలిసి పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఉయ్యాల నరేంద్ర మాట్లాడుతూ టీడీపీ కావలి అభ్యర్థికి పేదలు, దళితులు, గిరిజనులు అంటేనే గిట్టదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్లు ఉన్న కోటీశ్వరులే కావలి టీడీపీ అభ్యర్థికి మనుషులుగా కనబడుతున్నారన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో దళితులు, గిరిజనులను ముప్పు తిప్పలు పెట్టిన వ్యక్తి మన కావలి లో పోటీ చేసి సేవ చేస్తానని చెబుతుంటే.. ఖడ్గ మృగం సాధువుగా మారానని చెబుతున్నట్లు ఉందన్నారు. కరోనా రోజుల్లో కావలి ప్రజలు కోసం పైసా సహాయం చేయని ఆయను, ఈ రోజు ప్రజాసేవకుడినంటూ చెప్పుకుంటే ఊసరవెల్లులు కూడా సిగ్గుపడతాయన్నారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ తారతమ్య బేధాలు లేకుండా ఉండే ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకుంటేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.

అక్రమాల పుట్ట కావ్య కృష్ణారెడ్డి

- అక్రమ మైనింగ్‌తో కోట్లు కొల్లగొట్టాడు
- తప్పుడు వివరాలతో బ్యాంకుల్నే ముంచేశాడు
- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి



పార్టీలో చేరిన టీడీపీ నేతలతో కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: టీడీపీ కావలి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి జీవితం అంతా అక్రమాలు, దోపిడీలతో నిండి ఉందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఒట్టూరుకు చెందిన 50 కుటుంబాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరందరికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థి కావ్య పదేపదే తనపై 420 అని, ఏడు కేసులు ఉన్నాయని ఆరోపించడం సిగ్గుచేటన్నారు. తనపై ఉన్న ఏడు కేసుల్లో ఆరు కేసులు టీడీపీ హయాంలో అప్పటి జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర పెట్టించిన తప్పుడు కేసులేనని తెలిపారు. ఏడో కేసు గీతామందిరంలో పూజలు చేస్తుంటే ఎన్నికల ప్రచారం చేస్తున్నాని టీడీపీ పెట్టిన అక్రమ కేసేనని స్పష్టం చేశారు. కావ్య కృష్ణారెడ్డి మాదిరిగా తాను ఎవరినీ మోసం చేయలేదన్నారు. గొర్రెలు, మేకల పెంపకం పేరుతో డబ్బులు దండుకుని జైలుకు వెళ్లిన చరిత్ర కావ్యదని ఎద్దేవా చేశారు. ఉదయగిరి నియోజకవర్గంలో అక్రమ మైనింగ్‌తో రూ.కోట్లు కొల్లగొట్టాడని, లేఅవుట్ల పేరుతో డబుల్ రిజిస్ట్రేషన్లు చేసి బ్యాంకుల్ని మోసం చేశాడని ఆరోపించారు. చివరకు సొంత ఇంటికి కూడా రెండు సర్వే నంబర్లతో రెండు బ్యాంకుల నుంచి లోన్లు తీసుకుని మోసానికి పాల్పడిన ఘనత కావ్యదేనన్నారు. తన అక్రమ మైనింగ్‌ను ప్రశ్నించిన వ్యక్తులను చంపేదుకు కూడా వెనుకాడకుండా దాడులు చేసిన రౌడీచరిత్ర కావ్యదేనన్నారు. ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారని, మే 13న జరిగే ఎన్నికల్లో సరైన తీర్పు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కావలి అభివృద్ధి వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమనే విషయాన్ని ప్రజలకు తెలుసని స్పష్టం చేశారు.

చంద్రబాబు బూటకపు హామీలు నమ్మవద్దు



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

దుత్తలూరు: అధికారం కోసం చంద్రబాబు చెబుతున్న బూటకపు హామీలు నమ్మవద్దని జెడ్పీటీసీ లెక్కల లక్ష్మీకాంతమ్మ ఓటర్లకు తెలిపారు. బుధవారం మండలంలోని తెడ్డుపాడులో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ జగన్‌మోహన్‌రెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వివరించారు. గత ఐదేళ్లలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి పేదల ఆర్థికాభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. అదే చంద్రబాబు 14 ఏళ్ల సీఎంగా పని చేసి బూటకపు హామీలిచ్చి ఆ హామీలు నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. మళ్లీ వైఎస్సార్‌సీపీకే అధికారం ఇస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఎంపీగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు తుమ్మల వెంగయ్యచౌదరి, బ్రహ్మేశ్వరం సర్పంచ్ మీసాల సుబ్బరాయుడు, నాయకులు శ్రీహరినాయుడు, ఎల్‌పీ కొండారెడ్డి, కండ్లగుంట వెంకటరెడ్డి, దొంతిరెడ్డి ఓబుల్‌రెడ్డి, తిరివీధి చెన్నకేశవులు, నాగోతు చిన్నా, మస్తాన్, వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

రమణీయంగా శ్రీనివాసుడి కల్యాణం



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న దంపతులు

ఉదయగిరి: మండలంలోని గండిపాళెం జలాశయ సమీపంలోని సిద్దేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీనివాసుని కల్యాణ మహోత్సవం రమణీయంగా జరిగింది. వేదపండితులు కల్యాణ మహోత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ అనంతరం కల్యాణ వేదికపై ఆశీనులను చేసి వేద మంత్రోచ్ఛారణల మధ్య కల్యాణాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు



సీఐటీయూ జెండా ఎగుర వేసి సెల్యూట్ చేస్తున్న నాయకులు, కార్మికులు

వరికుంటపాడు: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో బుధవారం సీఐటీయూ నేత రమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. కార్మిక జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించు కోవాలన్నారు. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.హరినారాయణ, మురళీధర్ రెడ్డి, శివ, మనోజ్‌కుమార్, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో..



బస్టాండ్ సెంటర్‌లో కార్మిక జెండా ఎగురవేస్తున్న సీఐటీయూ నాయకులు

ఉదయగిరి: పట్టణంలోని ఆర్టీసీ, పంచాయతీ బస్టాండ్ సెంటర్‌లో బుధవారం ఆర్టీసీ కార్మిక సంఘాలు, సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘాల నాయకులు కార్మికుల జెండాను ఎగురవేసి సెల్యూట్ చేశారు. అనంతరం పలువురు కార్మిక దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాకు వెంకటయ్య, నాగేశ్వరరావు, ఫరిద్దీన్‌బాషా, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల్లో ఒకరి డీబార్

వెంకటాచలం: వీఎస్‌యూ పరిధిలోని అనుబంధ కళాశాలల్లో బుధవారం నిర్వహించిన డిగ్రీ పరీక్షల్లో ఒక విద్యార్థి డీబారయ్యారని పరీక్షల నిర్వహణాధికారి మధుమతి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నిర్వహించిన ఐదో, ఆరో సెమిస్టర్ పరీక్షలకు 5528 మందికి గానూ 4977 మంది హాజరయ్యారని చెప్పారు. నగరంలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఒక విద్యార్థి డీబారయ్యారని పేర్కొన్నారు. మధ్యాహ్నం నిర్వహించిన నాలుగో సెమిస్టర్ పరీక్షకు 3577 మందికి గానూ 247 మంది గైర్హాజరయ్యారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు

నెల్లూరు సిటీ: భర్త అదృశ్యంపై భార్య రూరల్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసింది. వివరాలు...రూరల్‌మండలం కందమూరుకు చెందిన ఏ మధు వరికోత యంత్రం పనికి వెళ్తుండేవాడు. అప్పుల ఎక్కువ చేయడంతో ప్రవర్తన మార్చుకోవాలని భార్య మందలించడంతో 2022 నవంబర్ 10వ తేదీ నాడు ఇంటి నుంచి వెళ్లాడు. అప్పటి నుంచి ఇంటికి తిరిగిరాలేదు. దీంతో భార్య రూరల్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ భారీ బైక్ ర్యాలీ



ఉదయగిరిలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న అభినవ్‌రెడ్డి

ఉదయగిరి: వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, ఉదయగిరి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిలను ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరుతూ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువనేత మేకపాటి అభినవ్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఉదయగిరిలో భారీ బైక్ ర్యాలీ జరిగింది. స్థానిక మేకపాటి వ్యవసాయ కళాశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో ఉదయగిరి పట్టణానికి చెందిన వందలాది మంది యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అభినవ్‌రెడ్డి మాట్లాడుతూ తమ తండ్రి మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి ఒక్క అవకాశమిస్తే వచ్చే ఐదేళ్లలో ఉదయగిరి నియోజకవర్గాన్ని పూర్తిగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. పరిశ్రమలు స్థాపించి వలసలు నివారిస్తామని తెలియజేశారు. ఉదయగిరి నియోజకవర్గంలో మూడు రహదారుల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఈ పనులు పూర్తయితే రవాణా వ్యవస్థ మెరుగుపడి ఎంతో మంది పెట్టుబడిదారులు ఈ ప్రాంతంలో పెట్టుబడి పెంటేదుకు పోటీ పడతారన్నారు. ఉదయగిరిని పర్యాటక పరంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గత నలభై ఏళ్ల నుంచి ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మేకపాటి కుటుంబం నుంచి వచ్చిన రాజగోపాల్‌రెడ్డిని ఆదరించాలని అభ్యర్థించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు చేజర్ల సుబ్బారెడ్డి, మూలె వినయ్‌రెడ్డి, అక్కి భాస్కర్‌రెడ్డి, గడియాల్చి ఎస్దాని, కల్లూరు కృష్ణారెడ్డి, ముర్తుజాహుస్సేన్, టీవీ ఆర్టిస్ట్ రింగ్‌రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

మామయ్యను ఆదరించండి



సీతారామపురం ఎన్నికల ప్రచారంలో మెషిన్ కుడుతున్న నిహారికారెడ్డి

సీతారామపురం: ఉదయగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన కోడలు నిహారికారెడ్డి బుధవారం సాయంత్రం సీతారామపురంలోని తోటకాలనీ, రజకకాలనీ, బెస్తకాలనీల్లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్న ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తూ ఫ్యాను గుర్తుపై ఓటేయాలన్నారు. నిరుపేదలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమ పాలన కోసం మనమంతా జగనన్నకు అండగా నిలవాలన్నారు. అందుకోసం ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పీసీ అల్లూరురాజు, పార్టీ మండల అధ్యక్షుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బసిరెడ్డి కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనరు మాబయ్య, బాలాయపల్లి మాజీ సర్పంచ్ బసిరెడ్డి రమాదేవి, మాజీ ఎంపీపీ నేలటూరి అబ్రహం, సొసైటీ డైరెక్టర్ తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

నాన్నను గెలిపించండి



ఎమ్మెల్యేగా రామిరెడ్డిని గెలిపించాలని అభ్యర్థిస్తున్న కుమార్తె సంహిత రెడ్డి, అల్లుడు అఖిలేష్ రెడ్డి

కావలి: ఎమ్మెల్యేగా నాన్నను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కుమార్తె సంహితరెడ్డి, అల్లుడు అఖిలేష్‌రెడ్డి కావలిలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా, సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి చెందాలన్నా జగనన్న ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నాన్నను, ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు.

క్లుప్తంగా

వైభవంగా పార్వేట ఉత్సవం



అశ్వవాహనంపై కోదండ రామస్వామి

చేజర్ల : మండలంలోని మడపల్లిలో కోదండరామస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా పార్వేట ఉత్సవాన్ని మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. తొలుత విశేషాలంకరణలో ఉన్న స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అశ్వ వాహనంపై గ్రామోత్సవంగా పార్వేటకు బయలుదేరారు.

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారం నేడు

ఆత్మకూరు : వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి గురువారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎన్నికల ప్రచారం చేస్తారని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమయ్యే ప్రచారం 14, 19, 20, 16, 17 వార్డుల్లో సాగుతుందన్నారు. పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని కోరారు.

చేజర్లలో రోడ్‌షో

చేజర్ల : మండల కేంద్రమైన చేజర్లలో నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి గురువారం రోడ్‌షో చేస్తారని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి కార్యాలయ ప్రతినిధులు బుధవారం తెలిపారు. సాయంత్రం 4 గంటలకు జరిగే రోడ్‌షోలో విజయసాయిరెడ్డితో పాటు ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొంటారన్నారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బీజేపీ నేతల ప్రచారం

ఆత్మకూరు : టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి విజయం కోసం బీజేపీ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆ పార్టీ నేతలు కుడముల సుధాకర్‌రెడ్డి, కె.సుధాకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని తొమ్మిదో వార్డు అనంతరాయనేని గిరిజనకాలనీలో ప్రచారం సాగించారు. కార్యక్రమంలో యానాదిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శంకర్‌రెడ్డి, పెంచలరెడ్డి పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన అబ్జర్వర్లు



అభ్యర్థులతో సమీక్షిస్తున్న ఎన్నికల జనరల్ అబ్జర్వర్లు

ఉదయగిరి: ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఉదయగిరిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను బుధవారం జనరల్, పోలీస్ అబ్జర్వర్లు రామ్‌కుమార్‌గౌతమ్, అశోక్‌దూబే పరిశీలించారు. ముందుగా స్థానిక ఆర్వో కార్యాలయంలో జనరల్ అబ్జర్వర్ రామ్‌కుమార్ గౌతమ్ పోటీలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రతినిధులు, ఇండిపెండెంట్లకు పలు సూచనలు చేశారు. ఎన్నికల కమిషన్ సూచించిన నియమ నిబంధనలు తప్పని సరిగా పాటించాలన్నారు. ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయన్నారు. స్థానిక ట్యాంక్‌బండ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును పోలీసు అబ్జర్వరు అశోక్‌దూబే పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో ఎం.రాజారమేష్ ప్రేమ్‌కుమార్, ఏఆర్వో నెప్రూబాబు, సీఐ వేల్పుల గిరిబాబు, ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపై కుమారుడి దాడి

నెల్లూరు సిటీ: తన పేరుపై ఆస్తి రాయించలేదని తల్లిపై కుమారుడు దాడికి పాల్పడిన ఘటన రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలు..సౌత్‌రాజుపాళెంలో పీ తిరుపతమ్మ నివాసం ఉంటున్నారు. గత నెల 29న తిరుపతమ్మ, పెద్ద కుమారుడు గోపీ మధ్యన ఆస్తికి సంబంధించిన గొడవ జరిగింది. ఈ క్రమంలో కుమారుడు పూల కుండీతో దాడికి పాల్పడడంతో తిరుపతమ్మ తలకు గాయమై ఆస్పత్రిలో చేరింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు

భర్త అదృశ్యంపై భార్య రూరల్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసింది. వివరాలు... రూరల్‌మండలం కందమూరుకు చెందిన ఏ మధు వరికోత యంత్రం పనికి వెళ్తుండేవాడు. అప్పుల ఎక్కువ చేయడంతో ప్రవర్తన మార్చుకోవాలని భార్య మందలించడంతో 2022 నవంబర్ 10వ తేదీ నాడు ఇంటి నుంచి వెళ్లాడు. అప్పటి నుంచి ఇంటికి తిరిగిరాలేదు. దీంతో భార్య రూరల్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జగనన్నతోనే పేదల ఆర్థికాభివృద్ధి



సంగం : ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



చేజర్ల : ఆదూరుపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు పార్థసారథి

చేజర్ల : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లుగా అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందించారని, ఆయనతోనే పేదల ఆర్థికాభివృద్ధి సాధ్యమని జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి తెలిపారు. మండలంలోని ఆదూరుపల్లిలో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పీర్ల కోటయ్య, చీర్ల రమణయ్య, పెంచలయ్య పాల్గొన్నారు.

ఆదరించండి

సంగం : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనను మరోసారి ఆదరించాలని వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రమైన నిమ్మతోపు సెంటర్‌లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్న సారథ్యంలో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, మరోసారి ఆయన్ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబును ప్రజలు విశ్వసించరు

చేజర్ల : 2014 ఎన్నికల్లో 600 హామీలిచ్చి ఒక్కటీ అమలు చేయని చంద్రబాబును ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రగుంట పెంచలయ్య అన్నారు. మండలంలోని మడపల్లిలో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైపే ఉన్నారని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

చేజర్ల : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నాగులవెలటూరు గ్రామంలో బుధవారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన ప్రతిఒక్కరూ మరోసారి వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, వైస్ ఎంపీపీ వేలూరు తిరుపతినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డి.రవీంద్రనాయుడు, సుందరరామిరెడ్డి, రామమనోహర్‌రెడ్డి, తేళ్ల శేఖర్‌రెడ్డి. బి.మాలకొండారెడ్డి, మురళీకృష్ణ యాదవ్, రామచంద్రయ్య, కిశోర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ఆత్మకూరురూరల్ : మండలంలోని ఆరవేడు, ఎ.జంగాలపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డికి, ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థిగా మేకపాటి విక్రమ్‌రెడ్డికి ఘన విజయం చేకూర్చాలని వారు కోరారు. మండల జేసీఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రగుంట పెంచలయ్య, ఎస్సీసెల్ కన్వీనర్ సిద్ధం వెంకటేశ్వర్లు, బట్టేపాడు సొసైటీ మాజీ అధ్యక్షుడు వాసిపల్లి లక్ష్మిరెడ్డి, సర్పంచ్‌లు సూరం ప్రసాద్‌రెడ్డి, బొలిగర్ల వెంకటేశ్వర్లు, మాలేపాటి సతీష్‌నాయుడు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు రమేష్ నాయుడు, జనార్దన్‌రెడ్డి, మహిళా నాయకులు తోడేటి భాగ్యమ్మ, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

ముమ్మర ప్రచారం

సోమశిల : అనంతసాగరం మండలం పడమటి కంభంపాడు పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎ.శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌కు జైకొడుతూ ఇంటింటికీ తిరిగారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి వైఎస్సార్‌సీపీ ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాగులకుంట పెంచలరెడ్డి, ఎస్.కొండారెడ్డి, సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

అనంతసాగరం మండలం బొమ్మవరం పంచాయతీలో జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గోగులపల్లి గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా విక్రమ్‌రెడ్డిని, ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అక్కలరెడ్డి కొండారెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, ఉప సర్పంచ్ నారాయణరెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, రామాంజనేయరెడ్డి, శ్వేతా, సన్నపురెడ్డి పెంచలరెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.



చేజర్ల : మడపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పెంచలయ్య



ఆత్మకూరు : ఏడో వార్డులో..

• మండలంలోని మంచాలపల్లి గ్రామంలో దశరథరామిరెడ్డి, అంజయ్య, అనంతసాగరం మండల కేంద్రంలో రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాలు ముమ్మరంగా సాగాయి.

ముస్లింల ముమ్మర ప్రచారం

ఆత్మకూరు : ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిన దివంగత వైఎస్సార్‌కు జీవితాంతం రుణపడి ఉన్నామని, ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటామని పలువురు మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 7, 17 వార్డుల్లో ముస్లిం మైనార్టీలు, మహిళలు కలిసి వైఎస్సార్‌సీపీకి మద్దతుగా బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా విక్రమ్‌రెడ్డిని, ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సయ్యద్ నౌషాద్‌బేగం, జమీర్‌బాషా, 17వ వార్డులో బేకరి మస్తాన్, సమద్ తదితరులు పాల్గొన్నారు.



సోమశిల : పడమటికంభంపాడులో..



సోమశిల : బొమ్మవరంలో..



ఆత్మకూరు : 17వ వార్డులో..



ఆత్మకూరురూరల్: ఆరవేడులో..



చేజర్ల : నాగులవెలటూరులో..

కార్మిక చట్టాలు.. రక్షణ కవచాలు



ఆత్మకూరురూరల్ : మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రాజేష్



ఆత్మకూరు: ఎల్ఆర్‌పల్లి సెంటర్‌లో..

• **ఘనంగా మేడే**

ఆత్మకూరురూరల్ : రాజ్యాంగం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక చట్టాలు ప్రతి కార్మికుడికి రక్షణ కవచాలు అని ఆత్మకూరు కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్ అన్నారు. మేడేను పురస్కరించుకుని ఆత్మకూరు ఆర్టీసీ డిపోలో న్యాయ సేవాధికార సంఘం ఆధ్వర్యంలో బుధవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కార్మిక చట్టాల గురించి తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ కరీమున్నీసా, సీనియర్ న్యాయవాది రమణయ్య, డిపో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

• **ఆత్మకూరు :** పట్టణంలోని ఎల్ఆర్‌పల్లి కూడలి వద్ద సీపీఎం ఆత్మకూరు శాఖ ఆధ్వర్యంలో బుధవారం మేడేను నిర్వహించారు. తొలుత సీపీఎం జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి షేక్ సందానీ, పట్టణ కన్వీనర్ డేవిడ్‌రాజు, నాయకులు వాగాల శ్రీహరి, కాలేషా, ఖాసీం, ప్రజానాట్య మండలి కళాకారులు గద్దర్ బాబు, జీవన్, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

అన్నివర్గాల ప్రజల్లో సంతృప్తి



మహిమలూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి తల్లి మణిమంజరి

ఆత్మకూరురూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్నివర్గాల ప్రజల్లో సంతృప్తి నెలకొందని, వచ్చే ఎన్నికల్లో వారు వైఎస్సార్‌సీపీకే పట్టం కడతారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తల్లి మణిమంజరి అన్నారు. మండలంలోని మహిమలూరులో ఆమె బుధవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు చిట్టమూరు జితేంద్రనాగ్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఉద్దాల పెంచలరావు, సర్పంచ్ పట్టెడ చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ చింతలపల్లి కవితమ్మ, మహిళా నాయకులు నాగరూపారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ప్రారంభం



ఆత్మకూరు : ఆత్మకూరుకు చెందిన శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు కంచి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ బస్టాండ్ ఆవరణలో, నెల్లూరుపాళెం సెంటర్‌లో చలివేంద్రాలను బుధవారం ప్రారంభించారు. తాగునీటితో పాటు మజ్జిగ చలివేంద్రాలను మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా, ఆర్టీసీ డీఎం కరీమున్నీసా చేతుల మీదుగా ఆరంభించారు. కార్యక్రమంలో విశ్రాంత హెచ్ఎం కేవీ శేషారెడ్డి, వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు యానాదిరెడ్డి, రాంపల్లి ప్రసాద్‌రెడ్డి, పుచ్చలపల్లి రవీంద్రరెడ్డి, జి.సురేష్‌బాబు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి

సీతారామపురం: ఉపాధి కూలీల సంఖ్య గణనీయంగా పెంచాలని ఎంపీడీఓ అబ్దుల్‌కలాం ఆజాద్ అన్నారు. ఆయన బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. వేసవి దృష్ట్యా ఉపాధి పనులు ఉదయం ఆరు నుంచి పది గంటల్లోగా జరిగేలా చూడాలన్నారు. పని ప్రదేశంలో కూలీలకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుభాషిణి, ఈసీ సువార్తయ్య, టీఏలు,ఎఫ్ఏలు పాల్గొన్నారు.

రమణీయంగా శ్రీనివాసుడి కల్యాణం

ఉదయగిరి: మండలంలోని గండిపాళెం జలాశయ సమీపంలోని సిద్ధేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీనివాసుని కల్యాణ మహోత్సవం రమణీయంగా జరిగింది. వేద పండితులు కల్యాణ మహోత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ అనంతరం కల్యాణ వేదికపై ఆశీనులను చేసి వేద మంత్రోచ్చారణల మధ్య కల్యాణాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న దంపతులు

డిగ్రీ పరీక్షల్లో ఒకరి డీబార్

వెంకటాచలం: వీఎస్‌యూ పరిధిలోని అనుబంధ కళాశాలల్లో బుధవారం నిర్వహించిన డిగ్రీ పరీక్షల్లో ఒక విద్యార్థి డీబారయ్యారని పరీక్షల నిర్వహణాధికారి మధుమతి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నిర్వహించిన ఐదో, ఆరో సెమిస్టర్ పరీక్షలకు 5528 మందికి గానూ 4977 మంది హాజరయ్యారని చెప్పారు. నగరంలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఒక విద్యార్థి డీబారయ్యారని పేర్కొన్నారు. మధ్యాహ్నం నిర్వహించిన నాలుగో సెమిస్టర్ పరీక్షకు 3577 మందికి గానూ 247 మంది గైర్హాజరయ్యారు.

వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతాం

సోమశిల : పనిమీద వెళ్తున్న తమకు బలవంతంగా టీడీపీ కండువాలు కప్పారని, అయితే మేము వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతామని అనంతసాగరం మండలం ఆమనిచిరువెళ్లకు చెందిన షేక్ సంధాని, మేకల శ్రీనివాసులు తెలిపారు. అనంతసాగరంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ నేత నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వారు వైఎస్సార్‌సీపీ కండువాలు వేసుకున్నారు. ఈ సందర్భంగా సంధాని మాట్లాడుతూ తాము మర్రిపాడుకు వస్తుండగా మార్గమధ్యలో పొంగూరులో టీడీపీ ప్రచారం జరుగుతుండగా, నా మిత్రుడు బలవంతంగా నన్ను తీసుకెళ్లి పార్టీ కండువా వేయించారన్నారు. శ్రీనివాసులును కూడా ఆత్మకూరులో అదే విధంగా టీడీపీ కండువాలు వేశారని తెలిపారు.



మాట్లాడుతున్న సంధాని, శ్రీనివాసులు

మేము మొదటి నుంచి జగనన్న అభిమానులమని, వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. వారి వెంట సర్పంచ్ సుబ్బారావు, శ్రీరాములు ఉన్నారు.